# జమీన్ రైతు

Regd. No. H. NL. 16
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 35
29-8-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి


# ప్రజల విపత్తులో కూడా ప్రచారమేనా?

మా ప్రత్యేక విలేఖరి

ప్రక్కవాడి ఇల్లు కాలుతుంటే తన చుట్టకు నిప్పుదొరికిందని సంతసించే ప్రబుద్ధులు మనలో ఇంకావున్నారు; ఈ కోవకు చెందినవారికిమాత్రం గోదావరి ముంపు, గంగమ్మతల్లి ప్రసాదించిన వరమే! ఎక్కడెక్కడివారో, ఎవ్వరెవ్వరో తెలియదుగాని, రాజమండ్రి, ఏలూరువంటి పట్టణాలనిండా కాంట్రాక్టర్లు క్రిక్కిరిసిపోయివున్నారు. రాబందులకైనా కుళ్ళినశవంకంపు అందడంలో ఆలస్యం జరుగుతుందేమోకాని, తుఫాను కాంట్రాక్టర్లకు ప్రకృతి ప్రళయ బీభత్స ప్రదేశాలు ఎప్పుడూ చేరువలోనే వుంటాయి. అర్జెంటుగా గండ్లు పూడ్చడానికి అధికారులిచ్చే పనులకోసం పి డబ్ల్యు డి కార్యాలయాలచుట్టూ మూగుతున్నారు.

గోదావరి వరద సహాయ కార్యక్రమాలను లాభసాటి వ్యాపారంగా మార్చుకోవడంలో ప్రభుత్వ సిబ్బందికూడా ఎవరికీ తీసిపోవడంలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. కూలినగుడిసెకు, కాలేకడుపుకు ప్రభుత్వమిచ్చే డబ్బు,బియ్యం పంపకాలలో అవినీతి అవధులుదాటిపోతూందట.

అన్నిటికంటే ఘోరము, హీనము అయిన విషయం– ఈ విపత్తును ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు తన రాజకీయపలుకుబడి పెంచుకోవడానికి వినియోగించడం. ఎక్కడ ఏ చిన్న సహాయ కార్యక్రమం జరిగినా, దానికి అత్యంత నైపుణ్యంతో పసుపురంగు పులుముతున్నారు ఎన్టీఆర్. సహాయ కార్యక్రమాల పర్యవేక్షణ పేరుతో 13మంది మంత్రుల చేత అక్కడ మకాంపెట్టించడంలో అంతరంగికోద్దేశ్యం ఇదేనని పరిశీలకుల అభిప్రాయం. ఉభయ గోదావరి జిల్లాలలోనే 10 మంది మంత్రులను కేంద్రీకరిస్తున్నారు అక్కడ పనిచేసే ఉన్నత ఐ. ఎ. ఎస్. అధికారులకంటే వీరిసంఖ్య అధికం. తుఫాను సహాయ కార్యక్రమాల అమలు సమయంలో మంత్రులొస్తే ఏమి జరుగుతుందో అందరికీ తెలుసు. వారి సేవలు చేయడానికే అధికారులకు సమయం చాలదు. అటువంటిది ఏకంగా జిల్లాకు ఐదేసిమందిమంత్రులొచ్చి నెత్తిన నిలబడితే ఇక పనులు జరిగేదేంది?

అయితే ఎన్టీఆర్‌కు కావలసింది పని త్వరితంగా జరగడంకాదు; జరిగేపని తన కృపవల్లేనన్న ప్రచారం. మంత్రులు చేసే కార్యక్రమంకూడా అదే! రాజీవ్ గాంధీ ఇచ్చిన 30 కోట్లకు, రాష్ట్రానివి 20కోట్లు కలవడంతో పెద్దమొత్తం నిధులే చేకూరాయి. మంత్రులు–తెలుగుదేశం మండలాధ్యక్షులు, కార్యకర్తలకు అనుకూలమైన, అవసరమైన పనులజాబితా తయారుచేయించి, వాటినే మొదలుపెడుతున్నారు. 'తెలుగుదేశం ప్రభుత్వ ధర్మం'గా పనులన్నీ జరుగుతున్నాయని ప్రజలను భ్రమింపజేస్తున్నారు. ఏ అధికారి అయినా స్వతంత్రంగా వ్యవహరించబోతే, వెంటనే మంత్రులనుంచి శ్రీముఖాలు వచ్చే ఏర్పాట్లు జరిగాయి.

## పనులన్నింటిపైనా పసుపుచొక్కాల పెత్తనం- ముఖ్యమంత్రినిధి అంటే ఎన్టీఆర్ స్వంతమట!

వరద సహాయ కార్యక్రమాలు జరిగే ప్రాంతంలో, ఆయామండలాధ్యక్షులు తప్పనిసరిగా పసుపుచొక్కా ధరించి నిలబడి, పనిని పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించాడట. శవాలపై రాజకీయాలు చేసేవారనలేముకాని, దాపు విపత్తునుకూడా ఓట్ల సేకరణకు వాడుకోగల చాణక్యులు వీరు. ఈ చాణక్యం ఈ ముప్పయ్యేళ్ళలో కాంగ్రెస్ వారు ఎవరూ ప్రదర్శించిన దాఖలాలు లేవు.

మరీ హేయమైన విషయమేమిటంటే- ముఖ్యమంత్రి సహాయనిధి అంటే, ఎన్టీఆర్ స్వంతంగా ఇచ్చే డబ్బని కొందరు తెలుగుదేశం కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారట. వదాన్యులు, ఉదారులు అయిన ప్రజలు మానవతాధర్మంగా సమర్పించిన సొమ్ము ఇది. అమాయక గ్రామీణులకు అంత వివరం తెలిసే అవ

–కొరవ 7వ పేజీలో


నెల్లూరు-మద్రాసు బస్టాండు ఎదురుగా రుచులలో అందరి మన్ననలు పొందిన హొటల్ న్యూ అజంతావారి పర్యవేక్షణలో



స్వాతి రెస్టారెంట్ (ఏ.సి.)

వెజిటేరియన్ అండ్ నాన్-వెజిటేరియన్

నేడే ప్రారంభం (29-8-1986)

ప్రారంభకులు :

గౌ॥ ఆనం రామనారాయణరెడ్డి, M.L.A

సమయం :

ఉదయం 9-45 గంటలకు

మాంసాహార, శాకాహార వంటకాలు మీ అభిరుచుల మేరకు నిపుణులైన వంటవారిచే తయారుచేయబడి ఎల్లవేళలా అందిస్తాం! విచ్చేయండి !!

# చిత్రసమీక్ష

(3వ పేజీ తరువాయి)

విజయ్ కళాశాలలో ప్రవర్తన, అమ్మాయిల్ని ఆకట్టుకోవడానికి చేసిన ప్రయత్నం తనను కాదన్న భారతిని ఏడిపించడం లాంటి దృశ్యాలు చక్కగా రూపొందించారు దర్శకుడు. విజయ్ చేసిన తప్పును ఎత్తిచూపిన ప్రిన్సిపాల్తో, కాలేజి మూతపడుతుందని చేసిన హెచ్చరిక, అది వక్రపాదిమాట మాత్రమేగాదు, ఈనాటి సమాజపు మాట.

విచ్చలవిడితనం గల్గిన విజయ్ లో మార్పును తీసుకొచ్చిన విధానం, శ్రేష్ఠ పుత్ర కృషిపరచే రీతిలోషంచి, భారతిని హెలికాప్టర్లో తీసుకెళ్ళడం, అక్కడ దొంగల ముఠా, ఆ సన్నివేశాలు కల్పితంగా ఉన్నాయి. అయితే ప్రభుత్వానికే దొంగని ఆ ముఠాను, ఒక్క విజయ్ ధ్వంసం చేయగల్గడం తెల్గుసినిమాచిత మనిపిస్తుంది ఆ ముఠా నాయకుడు భారతిని రేప్ చేయబోవడంకూడా ఆ పాత్ర స్థాయికి తగనిదని.

పంచభూతాలు భారతిని వేశ్యగా ముద్రవేయడం ఈనాటి సమాజానికి ప్రతీక. డబ్బుతో ఏమైనా చేయవచ్చుననే ఈ సమాజం యొక్క తీరుకు ఇది చక్కని చురక. అలాగే డి. బి. జి. కృష్ణవేణిని కాయబారం మోసుకొచ్చిన కృష్ణుడిగా వర్ణించడంలో కూడా ఆ పాత్ర స్థాయిని కాపాడలేదు రచయిత. ఆ సన్నివేశాలన్నీ కృతకంగా చిత్రీకరించారు రాఘవేంద్రరావు.

తెలుగు సినీపరిశ్రమ యువరక్తంతో పురకలేస్తున్నది. ఆరోగ్యవంతమైన పరిణామానికి నాంది పలుకుతున్నది. పాత ముఖాలు, రోతభావాలుపోయి తదుపరి యువకుల్లో 'క్రొత్త' దనాన్నందిస్తూ శోభాయమానమైపోతున్నది. అయితే అదే యువతలో నటనాసామర్థ్యం రానురానుతక్కువగా కన్పించడం శోచనీయం. కానీ, రామానాయుడు కుమారుడు వెంకటేష్ మాత్రం కొత్తవారందరిలోకి మెరుగుగా కన్పిస్తున్నారు. ఇంకొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈయనతెలుగుతెరకు చక్కని కథానాయకుడు కాగలడంటే అతిశయోక్తి కాబోదు!

ఫైటింగ్ సన్నివేశాల్లో వెంకటేష్ చూపిన చొరవ, సంభాషణలు చెప్పిన తీరు, భావాలు పలికించిన విధానం, చిన్నపిల్లల హృదయాల్లో తిష్టవేసుకున్న ఓ ప్రముఖ కథానాయకుడి పోకడల్లో సాగింది. ఈ అనుకరణతోబాటు, సంభాషణల్లో స్పష్టత ప్రకటిస్తే ఆ హీరోకు, వెంకటేష్ మంచి పోటీ ఇవ్వగల్గుతాడన్పిస్తుంది.

మిగతా పాత్రల్లో భారతిగా హిందీనటి ఖుష్బూ అందాల ప్రదర్శనేగాక నటనా ప్రదర్శనకూడా జరిగింది. సరిత, కృష్ణవేణిగా చాలా చిన్నపాత్రను పోషించింది. నటించాల్సిన అగత్యం పెద్దగా లేకుండా! రావుగోపాలరావు, రంగనాథ్, నూతన్‌ప్రసాద్ చక్కగా నటించారు.

వేటూరి 'టైటిల్' పాట చిత్రానికి ప్రాణం పోసింది. ★

## సినిమా

(8వ పేజీ తరువాయి)

రాజ్ తో రిషికపూర్ తో నటించడానికి జయప్రద నిరాకరించిందని బొంబాయి నుంచి వెలువడే కొన్నిపత్రికలు ప్రచురించాయి. తనను జయప్రద అగౌరవపరచిందని రిషికపూర్ భావించారు. ఇటీవల జయప్రదను కలుసుకున్నపుడు ఆ విషయం గురించి అడిగితే, "అవన్నీ! అవన్నీ గిట్టనివాళ్ళు పుట్టించిన పుకార్లు. 'నాగిన్' చిత్రంలో నేను నటించకపోవడానికి కారణం వేరేవుంది. చాలా సన్నివేశాల్లో నేను పాముతో నటించాలి. పామంటే నాకు చిన్నప్పట్నుంచీ భయం. అందుకే నేను ఒప్పుకోలేదు. దీనికి విపరీతార్థాలు తీసి నామీద దుష్ప్రచారం సాగించినవారు తెలితక్కువవారే అయివుండాలి. నాకు హిందీ చిత్రపరిశ్రమలో స్థానం లేకుండా చేయడానికి ఎన్నోప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో ఇదొకటి. ఏనాటికైనా నేనే హిందీలో నెంబర్-1 తారను" అని జవాబిచ్చింది.

### నెల్లూరీయుల చిత్రం పేరు మార్పు

ఎస్.కృపాకరరెడ్డినిర్మించేశ్రీకామాక్షి క్రియేషన్స్‌వారి చిత్రంపేరును మొదట "పరిచయం" అనుకున్నారు. తర్వాత "తాత-మనవళ్ళు"గా మార్చారు. ఇదివల 'పరిచయం' మొదటిపేరునే ఖాయం చేశారు దీనికి మాతృక 'పరిచయ్' అనే విజయవంతమైన హిందీచిత్రం. ఇందులో భానుచందర్, శరత్‌బాబు, సత్యనారాయణ, అమల మున్నగువారు నటించారు. మాటలు: గణేశ్‌పాత్రో, సంగీతం సత్యం, దర్శకత్వం: ఎస్. రామచంద్రరావు.

### సుబ్బరామిరెడ్డి హిందీ చిత్రం

ప్రముఖ హిందీ నిర్మాత యాష్ చోప్రాతోకలసి ప్రముఖ పారిశ్రామికవేత్త, సెన్సార్‌బోర్డ్ సభ్యులు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి ఒక హిందీ చిత్రాన్ని ఆగస్టు 24న ప్రారంభించారు. ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు, హైదరాబాదు నగరాలలో షూటింగ్ జరుగుతుంది. ఇందులో అనిల్‌కపూర్, రిషికపూర్, రాజ్‌బబ్బర్, అమ్రేష్‌పురి, ప్రేమ్‌చోప్రా, దేవన్‌వర్మ, జయసుధ, స్మితాపాటిల్, అమృతాసింగ్, షర్మిలా టాగూర్. ఒక ప్రత్యేకపాత్రలో రాజేష్ ఖన్నా నటిస్తున్నారు ఇదేకాకుండా మరికొన్ని హిందీచిత్రాలు నిర్మించడానికి కూడా సుబ్బరామిరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. ఉత్తరాదిన విగల నిర్మాత సుబ్బరామిరెడ్డి. ఈయన గతంలో డి. రామానాయుడుతో కలసి నిర్మించిన 'దిల్‌వాలా' హిందీచిత్రం గొప్ప హిట్ అయిందన్న విషయం అందరికీ తెలిసిందే.

### వేట మూడుభాషల్లో డబ్బింగ్

డాక్టర్ ఎం. తిరుపతిరెడ్డి నిర్మించిన సంయుక్తా మూవీస్ 'వేట' చిత్రంలో ఎ. కోదండరామిరెడ్డి కొన్ని కొత్తప్రయోగాలు చేశారు. అయినా ఆశించినంత విజయం ఆ చిత్రం సాధించలేదు. కాని, ఈ చిత్రాన్ని తమిళం, మలయాళం, హిందీ భాషల్లో డబ్ చేయడానికి కొందరు పోటీలు పడి పెద్దమొత్తానికే కొనుక్కున్నారు. డాక్టర్ ఎం. తిరుపతిరెడ్డి సెప్టెంబరులో ఒక కొత్తచిత్రాన్ని ప్రారంభించడానికి సన్నాహాలుచేస్తున్నారు, ఇందులో వెంకటేష్ హీరో. దర్శకత్వం: రవిచంద్ర

### మరో నాగయ్య చిత్రం

అలనాటి మేటి నటుడు చిత్తూరు నాగయ్య నటించిన: పోతన, త్యాగయ్య. వేమన చిత్రాలను పునర్నిర్మించిన నిర్మాతలగతి ఏమైందో అందరికీ తెలిసిందే. ఆ జాబితాలో కలిసిపోయె సంస్థ రాజలక్ష్మీ మూవీస్: వీరు భక్తరామదాసు చిత్రాన్ని తీయబోతున్నారు.


### కొన్నిచిత్రాలపేర్లు

చిత్రప్రసంతివారి చిత్రం: నేనే విడదల, సంయుక్తామూవీస్: నీలిమేఘాలు, దేవిఫిలిమ్ ప్రొడక్షన్స్: ఇంటిదొంగ భారత్ ఆర్ట్ మూవీస్: మావల్లె మొనగాడు వి. ఆర్. ఎం. క్రియేషన్స్: బ్రహ్మరాత, డి. వి. ఆర్ట్స్ క్రియేషన్స్: భార్గవ రాముడు, శ్రీ శరణం అయ్యప్ప ఫిలిమ్స్: గుండమ్మగారి మనవలు, రమా సినీఆర్ట్స్ పిక్చర్స్: కాలేజి కుర్రాళ్ళు, శివకృష్ణ మూవీస్: పెళ్ళికానుక, మెట్రోఫిలిమ్ కార్పొరేషన్: కామాగ్ని. ★


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

